అరుపులు... కేకలు... కూతలు!...

పరుగెత్తండి... ఉరకండి... అంటున్నారెవరో!...

వున్నోడు వున్నట్లే... నిలుచున్నోడు నిలుచున్నట్లే...

చేసే పని ఆపేసి అట్నుంచి అటే వురుకుతున్నారు...

ఎందుకో... ఏమిటో? ఎవరూ అడగలేదు... ఎవరూ చెప్పలేదు.

పైపంచె కింద పడింది చూడలే... కింది పంచె జారింది చూడలే... ఆత్రం... ఆత్రంగా ఉరికినోడు ఉరికినట్టే ఒకటే పరుగు...

పచ్చిగడ్డికోసం పోతున్న ఎల్లమ్మ చేతిలో గంపను కిందేసి... పరగందుకునె... ఊరి నుండి అప్పుడే బస్సు దిగొచ్చిన [illegible] పరుగెత్తిరి... సత్తాలేనోళ్లు గబగబా నడకలెత్తిరి...

"ఏమైందిరా? ఏం జరిగింది అట్ట పరుగెత్తతా ఉండారని" సుబ్బన్న అడిగె.

"ఏమో నాకూ తెలీదు. అందరూ ఉరకతావుంటే నేనూ పరుగెత్తతా వుండానని" ముందు పొయ్యే నాగరాజు వెనక్కి తిరిగి చూడకుండానే సమాధానం చెప్పె...

గసలేదు... ఆయాసం లేదు... అలుపు లేదు... ఒకటే పరుగు... ఏదో ప్రమాదం జరిగినట్లుంది!?... లేకపోతే ఇంతమంది... ఊరు ఊరంతా ఎగువ చెరువువైపు పరుగులు తీస్తున్నారంటే... చిన్న ప్రమాదం కాదు... పెద్ద ప్రమాదమే జరిగినట్లుంది.

ఇక నాకూ ఉండబట్టలా... ఒళ్లూ... కాళ్లూ తొందర చేస్తే నేనూ వాళ్ల వెనకే ఉరికితి...

కొంత దూరం పోయినానో లేదో కుడి చెప్పు తెగి పాయె... రెండు చెప్పులూ ముండ్ల పొదలోకి విసిరి అదే పరుగందుకుంటి...

"రెడ్డెప్పమామా... రెడ్డెప్పమామా నేనొస్తాండా నిలూ"అంటే వెనక్కి తిరిగి చూస్తి.

రొప్పతా... గసపోస్తా నాతో వచ్చి కలుసుకునె రామచంద్ర.

"ఏమిరా... రామచంద్రా నువ్వైనా చెప్పరా ఏం జరిగింది అందరూ ఎందుకు వురకుతున్నారు?..."

"ఆ... పాలేటి చిన్నకొడుకు రమేష్ బోరు బొక్కలో పడిపోయినాడంట మామా."

"అయ్యో యా బోరుబొక్కలో రా."

"అదే మామా ఎగువ చెరువు కుడిమొరవ పక్కనుండే పీలోరోల్ల బోరుబొకలో"అని పరుగెత్తతానే చెప్పె రామచంద్ర.

మా దౌడు చూసి దావలో గడ్డిమేస్తున్న ఆవులూ ఎద్దులూ భయపడి పారిపోయ.

ఏదో జరిగిందని అనుమానంతో ఆవులు మేపుతున్న సోముడు కూడా మాతోపాటు పరుగెత్తె. రామచంద్ర చెప్పిన విషయం విని సోముడు తొందరగా పోవచ్చని చేండ్లకు అడ్డంపడి దారితీసె. మేమూ వాని వెంబడి బడితిమి.

గుంతలు లేదు... మిట్టలు లేదు... కంపలు లేదు... తీగలు లేదు... రాళ్లు లేదు... రప్పలు లేదు... కాళ్లల్లో దిగిన ముండ్లను పెరికిపారేస్తూ... వగరస్తా ఎగువచెరువు మొరవచేరుకుంటిమి.

⁂

అప్పటికే అక్కడ గుమికూడిన జనం హాహాకారాలు చేస్తున్నారు.



# జల్లేడ

– టి.తిప్పారెడ్డి

సుమారు నూరుమంది జనం. అందరి మొగాల్లో ఆత్రం... ఆందోళన... విషాదంతో మొహాలు వాడిపోయినాయి.

బోరుబొక్కలోనుండి పిల్లలాడు రమేష్ మూలుగులు వినపడుతున్నాయి.

గడ్డన రమేష్ అమ్మా నాన్నా "నాయనా... బిడ్డా... కొడుకా... ఇట్టయిపాయ ఏలరా" అని భోరున ఏడుస్తున్నారు. వాళ్ల గోడు చూసి జనాల కళ్లల్లో కూడా నీళ్లు కారుతున్నాయి.

"జరగండి... జరగండి...బోరు దగ్గరికి రాకండి!... లోపలికి మట్టి పడుతుంది... అందరూ గుంపుగూడితే బొక్కలోకి గాలి ఆడదు... పిల్లోడు ఇంకా భయపడిపోతాడు" అంటూ సుబ్బారెడ్డి అందరినీ దూరంనెట్టుతా వుండాడు.

అయినా ఈ పక్కదోస్తే... ఆ పక్కనొచ్చి బోరుబొక్క లోకి తొంగి జూస్తావుండారు. ఆత్రంగా జనాల "రాకండి...రాకండి దూరం జరగండి అంటూనే బాబూ... నాయనా... రమేషూ... నువ్వు భయపడొద్దు మేమంతా వుండాము... నిన్ను ఎట్టనో ఒగట్ల పైకితీసు కొని ఇంటికి పోతాము. అంతవరకూ ఇక్కడినుండి క లము" అని మద్దెలయ్య పిల్లోడికి ధైర్యవచనాలు చెబ తున్నాడు.

అంతలో సోముడు దగ్గరకొచ్చి "రెం గంటలైందంట పిల్లోడు బోరులో ప వీని తోడుగా వచ్చిన ఆవలగాసే పిల్లో పల్లెకు వురికొచ్చి చెప్పినారుట. నూ నిమి అంబులెన్స్‌కు ఫోన్‌చేసి రంట. కాలవలు తవ్వే జేసీ కూడా వస్తుందంట. తొంద వొస్తే బాగు డన్నా...పిల్లోడు లోప ఉడికిపోతా వుంటాడ పాపం" అనె.

సోముని మాటలు ఆలకి చినట్లు నూటెనిమి అంబులెన్ వొచ్చేశ. వొస్తానే సిలిండరు బో పక్కనపెట్టి గాలిపైపు లోపలికి వ లిరి. ఎవరో అడిగితే "ఇది ఆక్సి నయ్యా పిల్లోడికి ఇంక భయం లేదు. ఇంక పైకి దియ్యడవే ఆలోచన చెయ్యాల్ల అని చెప్పిరి అంబులెన్స్ సిబ్బంది.

"దూరం పోండి... దూరం పోండి... ఇర ముప్పై బారలు దూరంలో వుండండి దగ్గర రావొద్దు"అని చెప్పె మద్దెలయ్య జనాలకు.

రమేష్ అమ్మానాన్నను కూడా చెయ్యిబ దూరంగా తీసుకుపోయి కూర్చోబెట్టిరి.

అంతలో జెసీపి వచ్చె... ఆ వెనకనే ఎమ్మెల్యే చెం ద్రాయుడు వచ్చేసె... వస్తానే "ఎబ్బుడుపడినాడ పిల్లోడు లోపలికి?" అడిగె ఎమ్మెల్యే.

"రెండుగంటల పైనైంది సార్" అని మద్దెలయ్య చెప్పె

"ఎట్ల పడినాడు?"

"మడికాడ టమాటాలు పెరికే పనుందని పిల్లోని బడి నిలిపి గొడ్లకాడికి పంపినారు. పిల్లోల్లతో ఆడ కుంటా... గంతులేస్తా... గమనించక పడిపోయినాడ "సార్"అని చెప్పె సుబ్బారెడ్డి.

"పిల్లోని వయసెంతుంటాది. పేరేమి?"

"వయసు ఎనిమిది. పేరు రమేష్ సార్."

"సరిసరి జేసీపీ వచ్చింది గదా! ఆలస్యం చెయ కుండా తగ్గుగావున్న పడమట పక్క గుంత తవ్వుకుంట రాండని" ఎమ్మెల్యే జేసీపీ డ్రైవర్‌కు చెప్పె.

"మట్టిగడ్డలు మళ్లీ గుంతలోకి జారకుండా బాగా వె ల్పుగా బోరుపైపుకు తగలకుండా తొందరగా గుం జెయ్యి నాయినా" అని మద్దెలయ్య డ్రైవర్‌కు చెప్పె.

"జేసీపీ తవ్వడం మొదలుపెట్టె. 'తొందరగా తవ్వాలి తవ్వాలి"అని జనాల్లోంచి మాటలు.

అంతలో పేపరోల్లు వచ్చేసిరి స్కూటర్ల మీద.

⁂

పడమట సూర్యుడు వాలిపోయె. మబ్బు నేలమీ వాలతా వుంది. దూరంగా చెట్లమీద గువ్వలు వాల తున్న అరుపులు...

ఇక్కడ పిల్లోడి అమ్మానాన్నల శోకం. అందరి హృదయాలూ బరువెక్కిపోయినాయి. వాతావరణం విషాదమయంగా వుంది. బాధ తాండవం చేస్తోంది.

నూటెనిమి వ్యాను లైట్లు ఆన్‌చేసి బోరుబొక్కవైపు ఉంచారు. పేపరోళ్లు తమ కెమెరా లైటు బొక్కలోకి ఫోకస్ చేశారు. కాంపౌండరు టేపు లోపలికి వదిలాడు. పిల్లోడి తల వరకూ టేపు పోనిచ్చి తీసేశారు. పిల్లోడి భుజాలు రంధ్రం గోడలకు నొక్కుకుపోయాయి. భుజాలమీద పైనుంచి జారిన మట్టి వుంది.

"పిల్లవాడు ముప్పై అడుగుల్లో కిందుగా ఉన్నాడని" కాంపౌండరన్నాడు.

"తొందరగా తవ్వమనండి. పిల్లవాడి మూలుగుల శబ్దం తగ్గుతూ వుందని" నూటెనిమి నర్సు చెప్పింది.

బోరుపక్క సమాంతరంగా వాలుగా లోతుకు గుంత తవ్వుతా వుంది జెసీపీ.

ఎవురు చెప్పినారో గానీ ఇంతలో ఓడిన ఎమ్మెల్యే వరదరాజులు వచ్చె...

వస్తానే "జాగ్రత్త...జాగ్రత్తగా తొందరగా తవ్వు"అని డ్రైవర్‌కు చెప్పి గెల్చిన ఎమ్మెల్యే పెద్దిరెడ్డికి నమష్కారం చేసి ఆయన దగ్గరకు పోయి మాట్లాడుతుండె...

పొడవూ... వెడల్పు... పదడుగులు తవ్వేశె... జేసీపీ...

ఏడిసి... ఏడిసి... సొమ్మసిల్లి కూలబడిపోయిరి పిల్లోని అమ్మానాన్నా...

చుట్టూపక్కలకు కూడా తెలిసినట్టుంది. మొత్తం ఐదారు నూర్ల జనాలు గుమికూడినారు. పిల్లోనికి ఏమీ కాకూడదని, గండంనుండి బయటపడాలని అందరి కళ్లూ ఆత్రంగా చూస్తున్నాయి.

ఇంతలో నోటితో ఊరందరినీ జడిపించే సుబ్బక్క "ఏడుచుకుంటావచ్చి పరమాత్మా బిడ్డను ఆపదనుండీ కాపాడు సామీ"అంటూ భూమికి మొక్కె...

పనీపాటా లేకుండా చిల్లర దొంగతనాలు చేసే చిల్లర శీను కూడా వచ్చె. వస్తానే అటూఇటూ చూసి అంబులెన్స్‌లో ఒక డబ్బా అడిగి తీసుకునిపోయి తాగే నీళ్ళు తెచ్చె. కొందరి దాహం తీర్చి మళ్ళీ నీళ్లకోసం పాయె.

అయినోళ్లూ- కానోళ్లు అందరూ ఒకటిగా ఒకరుకొకరు మాట్లాడుకుంటూ ఆపదనుండి పిల్లోడు బయటపడాలని కోరుకుంటున్నారు.

ఇద్దరు ఎమ్మెల్యేలకూ- జనాలకూ శీనుకు- మద్దెలయ్యకు సుబ్బారెడ్డికి ఒకరికొకరంటే పడదు. కానీ పిల్లోడు అందరినీ ఒకటిచేసినాడు.

మద్దెలయ్య చిల్లర శీనును పిలిచి "నాయనా నువ్వ ఇంకా ఎవుర్నయినా తోడుపిల్చుకుని ఆ బోరుపైపుకూ తవ్విన గుంతకూ మధ్యనుండే మట్టిని ఏ పారలతోనో చేతులతోనో పైపునకు తగలకుండా భద్రంగా గుంతలోకి తొయ్యండి" అనె చెప్పె.

జెసీపీ మట్టి తోడి దూరం పోసొచ్చే లోపల పైపు పక్కన మట్టిని తొలగించసాగిరి రాత్రి పది గావస్తోంది...

ఇక్కడున్న వాళ్లందరూ ఆకలనలేదు... నిద్రనలేదు...

ఒకటే ఆకలి పిల్లోడు క్షేమంగా బయటపడాలి అని అందరికీ... ఇరవై అడుగుల గుంత తవ్వడం జరిగింది...

ఎమ్మెల్యేలు... పేపరోల్లు... సుబ్బారెడ్డి మద్దెలయ్య... బోరు బొక్కనూ మట్టి తోడుతున్న గుంతనూ పరిశీలిస్తున్నారు. నేను కొంచెం చొరవగా వాళ్ల దగ్గరకెళ్లి నిలబడి వినసాగాను.

"బోరుబొక్క ఎవురేశారు మద్దెలయ్యా" అడిగాడు వరదరాజులు.

"ఆ పీలేరులో వుండే ఒక ఆసామి పసినాడు సార్... రేపెప్పుడో భూముల ధరలు పెరుగుతాయనో... లేక మామిడి తోటల్లాంటి పెంచుకుందామనో ఈ భూమి కొని... ఈ బోరు పసినాడు. నీరు పడకపోతే వదిలేసినాడు సార్" అనె మద్దెలయ్య.

ఇంతలో పేపరాయన ఎమ్మెల్యే పెద్దిరెడ్డితో "సార్. ఈ బోర్లు ఎక్కువయి పాయినాయ్. మనుషులెక్కువయి మనుషుల్లో ఆశ స్వార్థం ఎక్కువయి భూమికి బొక్కలేసి తరవాత తరాల నీరంతా తోడేస్తున్నారు. తోడగాతోడగా నీరయిపోయి బోర్లు ఎండిపోతున్నాయి. బోర్లు వట్టిపోతున్నాయి. పూడ్చకుండా అలాగే వదిలేస్తున్నారు. దేశంలో ఎక్కడో ఓచోట రోజూ బోర్లలో మనుషులు పడుతున్నారు. పడినవారు బ్రతికితే అది

"సార్, చిన్న సీసాకు తాడుకట్టి పిల్లవాడి నోటి దగ్గరికి వదిలి నీరు కొద్దికొద్దిగా తాపాము. పిల్లవాడి తల ముప్పై అడుగులు - కాళ్ల కిందకు ముప్పై నాలుగడుగులుంటుంది. మొత్తం ముప్పై ఆరడుగులు గుంత తవ్వితే చాలు. లోపల బాబు వేడికి చాలా సమయం తట్టుకోలేక పోవచ్చు. త్వరగా మట్టి తోడు పని జరగాలని"

అదృష్టం- మనుషుల సహకారం మీద ఆధారపడి వుంటుంద"ని అన్నాడు.

"చాలా మంచిమాట చెప్పావయ్యా ఈ పిల్లోడికి అదృష్టమివ్వాలని ఆ భగవంతుని ప్రార్థించే ఇంతమంది మనుషుల ప్రార్థన- సహాయం- ఆర్తన ఊరికే పోవు" అన్నాడు పెద్దిరెడ్డి విలేఖరితో.

నూటెనిమిది సిబ్బంది మా దగ్గరకొచ్చి "సార్, చిన్న సీసాకు తాడుకట్టి పిల్లవాడి నోటి దగ్గరికి వదిలి నీరు కొద్దికొద్దిగా తాపాము. పిల్లవాడి తల ముప్పై అడుగులు - కాళ్ల కిందకు ముప్పై నాలుగడు!గులుంటుంది. మొత్తం ముప్పై ఆరడుగులు గుంత తవ్వితే చాలు. లోపల బాబు వేడికి చాలా సమయం తట్టుకోలేక పోవచ్చు. త్వరగా మట్టి.తోడు పని జరగాలని" చెప్పిరి.

ఇంతలో "గూక్"... మని గుడ్లగూబ కూత వినపడింది.

మళ్ళీ ఏడుపులు మొదలయ్యాయి. పాశం, పేగు బంధం, ఆగమన్నా ఆగవు కన్నీళ్ళు. సమయం పన్నెండు దాటుతూ వుంది.

ముప్పై అడుగులకు పైగా మట్టి తోడబడింది.

"బాబూ, తొందరగా పని జరగనీ నాయనా నీకు పుణ్యముంటుంది" ఎమ్మెల్యే అనగా డ్రైవర్ తలూపాడు.

మళ్ళీ "గుడ్లగూబ కూసింది... గుమ్‌మ్‌హా" అని.

ఇంతలో అంబులెన్స్ లైట్లు ఆరిపాయ్. "ఏమైందని" వరదరాజు అడగగా "బ్యాటరీ డౌనైంది సార్"అని అంబులెన్స్ డ్రైవర్ చెప్పె.

పేపర్ విలేఖర్లు తమ స్కూటర్ల లైట్లు ఆన్‌చేసి బోరు బొక్కవైపు ఉంచిరి.

బోరుబొక్కవైపు చెవి పెట్టి ఆలకించాడు. శబ్దం రాక పోయేసరికి అనుమానంగా అంబులెన్స్ సిబ్బంది వైపు చూశాడు ఎమ్మెల్యే...

"ముప్పై ఆరడుగులు తవ్వేశారు సార్"అని డ్రైవర్ కేకేశాడు మావైపు చూశాడు.

అందరం గభాలున గుంత అడుగుకు చేరుకుంటిమి. ముందు ముప్పై ఆరడుగుల దగ్గరగా- తరువాత ఇరవై తొమ్మిదో అడుగు దగ్గర బోరుపైపునకు కోత మొదలు పెట్టిరి.

మామూలుగా పైపును కొయ్యడం కష్టం. వెల్డింగ్ వర్క్‌షాప్‌నుండి మోటర్ బ్లేడ్లు తెప్పించినట్టున్నారు. జెసీపీ బ్యాటరీకి వైర్లు తగిలించడంవల్ల పైపు కోయడం సులభమవుతోంది. కింద ముందుకోసి ఒక దుంగను రంధ్రానికడ్డంగా ఉంచిరి. పైన పక్కలా జాగ్రత్తగా పిల్లోడికి తగలకుండా కోసి పైపుముక్కను విడదీసిరి. ఒక్కసారిగా గాలి పీల్చిన పిల్లవాడు రెండడుగుల కిందున్న దుంగమీద జారిపడి పోబోతున్న బాబును అందరూ పట్టుకున్నారు.

ఎక్కడ దాచుకున్నాడో చిన్న నీళ్ళ బాటిల్ను చిల్లదీశాను. మూత తీసి నీళ్ళు బాబు మొహంమీద చల్లినాడు.

కళ్లు తెరవలేదు కానీ, సన్నగా మూలిగాడు బాబు.

పెదాల దగ్గర నీళ్ళు తడిపాడు శీను... చప్పరించాడు బాబు.

ఒకటే కేరింతలు రమేష్ గెలిచాడు... రమేష్ గెలిచాడు.

సుబ్బక్క గభాలున వచ్చి బాబును హత్తుకునింది. అమ్మా నాన్నలు ఆనందంతో ఒకటే ముద్దులు. అక్కడున్న వారందరి మొహాల్లో ఒకటే సంతోషం బాబు దక్కాడని. అంతే చాలని.

నూటెనిమిది సిబ్బంది బాబుకు చికిత్స చేయాలంటూ అంబులెన్స్‌లో ఆసుపత్రికి తీసుకెళ్ళారు. జేసీపీ డ్రైవర్‌కు అందరూ పొగడ్తలు అందజేశారు.

ఎమ్మెల్యేలు... విలేఖర్లూ... సుబ్బారెడ్డి... మద్దెలయ్యా... సుబ్బక్కా... చిల్లరశీను అంతా ఆనందంతో వెనుతిరిగారు.

❖ ❖ ❖

కథ అయిపొయ్యిందనుకుంటున్నారా!?... లేదు!!... ఇంకొంచెం వుంది. నిజంగా జరిగిన... నాకు తెలిసిన... నేను చూసిన కథ ఇలా జరగలేదు. వేరేలా వుంది.

మరణమంటేనే ఒణికిపోయే... భయపడిపోయే... అది ఊహకు కూడా రాకూడదనుకునే మనుషులు (నేను కూడా)- తమ చేతుల చేతల్తోనే తమ అకాల అంతిమ రాతల్ని ఎంత తేలిగ్గా రాసుకుంటున్నారో... తాత్కాలిక ఫలితాలనాశించి... స్వార్థాన్ని పెంచుకుని... ...

చావుగురించి చెబితే బిక్కచచ్చిపోతారని... గుర్తుచేస్తే తట్టుకోలేరని... అంగీకరించలేరని బాబు చచ్చిపోయాడని చెప్పలేదు. బాబు... చచ్చిపోయాడు... రమేష్ నిజంగా చచ్చిపోయాడు.

త్వరగా అంగీకరించలేకపోతే నిదానంగా... మెల్లగా... రిలాక్స్‌డ్‌గా అంగీకరించడానికి కొంత టైమ్ తీసుకోండి. ★

రచయిత చిరునామా:
**టి.తిప్పారెడ్డి,**
కేరాఫ్ మస్తాన్,
కె.జి.యస్.ప్రింటర్స్,
ఆర్.టి.సి. బస్టాండు ఎదురుగా,
కలికిరి (పో.మం)
చిత్తూరు జిల్లా.